

స్కూలు స్టాఫునంతా పరిచయం చేసిన హెడ్ మాస్టరు యింకెవరికోసరకో వెతుకు తున్నాడు పరిచయం చెయ్యదగ్గ వ్యక్తు లింకెవ రున్నా ? అని నేనూ ఆలోచిస్తున్నాను

' '''—స్టాఫ్ రూమ్ వైపు వెళ్తున్న ప్యూ... ..ట్టాడు హెడ్‌మాస్టరు

"ఏం ? సార్ !"

"సైన్సు టీచరు 'లాబ్' లో ఉన్నారో లేదో చూడు"

ధర్మయ్య 'లాబ్' వైపు పరుగుతీశాడు ఓ నిమిషంలో తిరిగివచ్చి "ఉన్నారుసార్ !" అన్నాడు.

"రండి 'లాబ్' చూసినట్టూ ఉంటుంది—సైన్సుటీచరు పరిచయమూ కలుగుతుంది" అంటూ లాబ్ వైపుగా నడిచాడు హెడ్‌మాష్టరు.

సైన్సు మేగజైనేదో తిరగేస్తున్న మంజుల వెనక్కు తిరిగి చూసి హెడ్‌మాష్టరుతోబాటు మరో అపరిచిత వ్యక్తిని చూసి కాస్తో అశ్చర్యపడింది.

"ఈమే ! సైన్సు టీచరు. మిస్. మంజుల ... ఇతను రంగారావుకు బదులు వచ్చారు. పేరు ప్రకాశరావు"

"నమస్తే" అన్నాను. మంజుల ప్రతి నమస్కారం చేసింది. కాని, ఆ ముఖంలో చూద్దామన్నా ఒక్క సంతోష రేఖ లేదు

హెడ్‌మాష్టరు లేబరేటరీకి సంబంధించిన ప్రశ్న లేవో అడుగుతున్నాడు

మంజుల యిష్టంగా ఉంటే జవాబు చెప్తోంది. కష్టంగా ఉంటే మానుకొంటోంది. హెడ్‌మాష్టరు కివ్వవలసిన మర్యాద మంజుల యివ్వక పోవడం చూసి నాకు చెప్పలేనంత ఆశ్చర్యం కలిగింది కొత్తగా వచ్చిన సైన్సు వస్తువులను చూస్తున్నాడు హెడ్‌మాష్టరు

మంజుల నిర్లక్ష్యంగా మేగజైను తిరగేస్తూంది. అసలు మంజుల అందమంతా ఆమె కళ్లల్లో అగుపించింది నాకు

మనిషి అంత పొడగరి కాకున్నా, 'హైహీల్స్' వేసిందానివల్ల పొడుగ్గా కన్పిస్తోంది. చామనచాయ. కోల ముఖం. విశాలమైన నల్లని కళ్ళు. చూడగానే అందగత్తె అని చెప్తాయి


రెండుజడలేసి నడినెత్తిన చుట్టిన చుట్టూ—చుట్టుచుట్టూ అందంగా అమర్చిన జాజి పూలమాలా మంజుల అందాన్ని రెట్టింపు చేశాయి చెవుల్లో చిక్కుడు ఆకుల్లాంటి బంగారు కమ్మలూ కుడిచేతిలో రెండు బంగారు గాజులూ, ఎడమ చేతి కో వాచీ తప్ప మరే ఆభరణాలూ లేవు గులాబిరంగు పిషాన్ చీరా, అదే రంగు సాటిన్ జాకెట్టూ ఓ వింత సొయగాన్నిస్తోంది.

"ఇక వెళ్దామా ?" హెడ్‌మాష్టరు నా వైపు చూసి అన్నాడు.

"ఊ ! లాబ్ చాలా నీటుగా ఉంది—మంజుల వైపు చూసి సన్నగా నవ్వి అన్నాను

"థ్యాంక్స్ !" అంది మంజుల మేగజైనులోనుండి తలెత్తకుండానే !

ఆ కంఠంలో మృదుత్వం గానీ— మర్యాద గానీ లేవు.



నేను కొంచం ఆశ్చర్యపడ్డం— బాధపడ్డం జరిగింది ఇద్దరం లాబ్ నుండి రీడింగ్‌రూమ్ వైపు నడిచాము మ్యాపుల మధ్య పెయింట్ చేసిఉన్న కొన్నిటిని చూడ్డంలో మునిగిపోయాను

"ఆ పెయింటింగ్‌లు వేసిం దెవరండీ ?"

"మంజుల"

"ఆ !"

"అవును, మంజుల చాల చక్కగా పెయింట్ చేస్తుంది పెయింటింగ్సంటే మీ కిష్టమా ?"

"ప్రాణం !"

హెడ్‌మాష్టరు నవ్వి "యిక పోదామా ?" అన్నాడు మంజులగురించి ఆలోచిస్తూ ఆయన వెనకే నడిచాను నా టైమ్‌టేబిల్ కాగితం చేతిలో పెట్టి ఆయన ఆఫీసు కాగితాల్లో బడ్డారు నేను స్టాఫ్‌రూంలో కొచ్చి కూర్చున్నాను

లయిదు సంవత్సరాలుగా పనిచేస్తున్న తనక్రింద పనిచేసే వారిని సగౌరవంగా చూసే హెడ్‌మాష్టరును నే నింతవరకూ చూళ్ళేదు అంతటి సహృదయుడి క్రింద పనిచెయ్యటం నా కెంతో ఆనందాన్ని కలిగించింది

పదిరోజులు జరిగిపోయాయి ఈ పది రోజుల్లో నే గమనించింది—మంజుల ఒక్కరోజు కూడా 'స్టాఫ్ రూం'లోకి రా క పో వ ట ం— స్కూల్లోనూ అంతగా కనుపించకపోవటం. రెండుసార్లు కావాలనే లాబ్ వైపు వెళ్ళాను. లాబ్‌కు తాళం వేసిఉంది బహుశః క్లాసు కెళ్ళి ఉండొచ్చునని తిరిగి వెళ్ళిపోయాను స్టాఫులో ఎవరినన్నా మంజులవిషయం అడిగి తెలుసుకుందా మనుకున్నా గాని — మెల్లగా వాళ్ళే చెప్పకపోతారా అని వూరుకున్నాను

ఆ తరువాత రెండురోజులు నేను కష్టపడి కనిపెట్టిన విషయం—ఫిఫ్త్ ఫారమ్‌కు నా ఇంగ్లీషు క్లాసు కాగానే సైన్సుకు మంజుల వస్తుందని. అందుకని కావాలనే నా క్లాసు లేటుగా వదిలాను

మంజుల అయిదునిమిషాలు వరండాలో నిల్చుంది

"సారీ మిస్ మంజులా !" చిరునవ్వుతో అన్నాను మంజుల ఏ జవాబు చెప్పకుండా నేరుగా క్లాసులోకి వెళ్ళిపోయింది

జవాబు చెప్పకుంటే పోయె ! కనీసం కన్నెత్తయినా చూళ్ళేదు !

నాలో పట్టుదల ఎక్కువైంది

మర్నాడు పదినిముషాలు కావాలనే లేటు చేశాను

మంజుల వరండాలో నిల్చొని—శూన్యంలోకి చూస్తూంది

"వెరీ సారీ ! మిస్ " నేను చెప్పేది గూడా విన్పించుకోక గాలి దుమారంలా లోపలి కెళ్ళింది.

నాకు పట్టుదల మరీ పెరిగింది.

వారం రోజులు అదే మోస్తరుగా జరిగింది. శనివారంరోజు సైన్సు పీరియడని పిల్లలు చెప్తున్నా వినిపించుకోక ఆ పీరియడంతా నేనే తీసుకున్నాను

క్లాసొదిలి వరండాలోకి వచ్చేసరికి మంజుల లాబ్ వైపు వెళ్తోంది

ఏమిటీ మనిషి ! ఎందు కా రీవి ! గొప్ప ! వారం రోజులుగా పరీక్షగా చూస్తున్నాను మంజుల షిఫాన్, నైలాన్ తప్ప మరో రకం చీర కట్టలేదు మంజుల అభిరుచులు కొన్ని నాకు వెగటు కలిగించాయి మంజులపై మంచి అభిప్రాయం ఏర్పడేందుకు అడ్డు తగిలాయి

రీడింగ్‌రూంలో మంజుల పెయింట్ చేసిన మనోహరదృశ్యాలు కళ్ళ ముందు ప్రతి నిమిషం మెదుల్తున్నాయ్ వాటియొక్క సౌందర్యం, లావణ్యం మంజుల హృదయంలో గూడా ఉందనీ—అయితే అది ఏ కారణంచేతనో గుప్తంగా దాచబడి ఉందనీ, ఆ సౌందర్య నిక్షేపాన్ని మట్టిలో కలిసిపోనీకుండా బైటకి తియ్యాలనీ ఓ తియ్యని ఆశ చిగురించింది

సోమవారం రోజు హెడ్‌మాష్టరు పిలుస్తున్నారంటే ఎందుకోనని వెళ్ళాను.

"ఏమిటీ మనిషి ! క్షణానికో రంగు - ఊసరవెల్లిలా !" అనుకున్నాడు ప్రకాశం మంజుల విచిత్ర ప్రవర్తన చూచి. కాని ఆమె కథ విన్న తరువాత......

"కూర్చోండి"

హెడ్‌మాష్టరుకు ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాను.

"దేశంలో ప్రతి ఒక్కరూ తాము తీసుకొనే జీతానికి తగినంత పని చేస్తే—దేశం యీపాటికి ఎంతో అభివృద్ధి చెందేది" చిరునవ్వుతో అన్నాడు హెడ్‌మాష్టరు. నాకేం అర్థం కాలేదు

"వీలైనంతవరకు క్లాసులు ఎగవేసేవాళ్ళనే చూశాను గానీ, మీలా తక్కువవాళ్ళ క్లాసులు గూడా తీసుకొని పనిచేసేవాళ్ళ నింతవరకూ నేను చూడలేదు."

"అలా ఉండడం బాగుంది—అయితే స్పెషల్ క్లాసులు తీసుకోవచ్చు ! కాని యితర్ల పీరియడ్సు తీసుకోవటం మాత్రం బాగులేదు !" నవ్వుతూనే అన్నాడు.

'అబ్బ ! ఎంత దయగా దండిస్తారీయన' అని పించింది అంత బాధలోనూ !

'ఇందంతా మంజుల పనే ! ఆ మాట నాతో అంటేనేం ? రత్నాలు రాల్తాయా ? అంత చిన్న విషయం హెడ్‌మాష్టరు వరకూ రావాలా ? ఛా! ఛా! మర్యాదా మంచీ లేదు ఎంత చదువుంటేనేం?

"పొరబాటైంది" లేస్తూ గొణిగాను హెడ్ మాష్టరు చిరునవ్వుతో సాగనంపాడు

ఏవిధంగా ప్రతీకారం తీర్చుకోవడమా అని ఆలోచిస్తూ కూర్చున్నాను

ఆ ఆలోచనలతోనే ఓ నెల జరిగిపోయింది. ఓ రోజున లాబ్ మీదుగా పోవాల్సొచ్చింది

"మిస్టర్" లాబ్ నుండి మంజుల కేకపెట్టింది

వినిపించుకోనట్టే ముందుకు సాగాను ఈసారి యింకా గట్టిగా పిల్చింది తప్పించుకోలేక తిరిగి చూశాను మంజుల చెయ్యి వూపింది. తప్పదను కొని లోపల కెళ్ళాను

"పిలుస్తూంటే విన్పించలే."

ఏమిటో ఆ దౌర్జన్యం ! విన్పించి నా పలకా అని ఎక్కడ రాసుంది ?

"వినిపించింది"

"అలాగా ! చెవుల్లో చెట్లు మొల్చాయేమో ననుకున్నా"

"ఎందుకు పిల్చారు ?"

"తొందరేం ?"

"వెళ్ళాలి. అర్జంటు పని ఉంది"

"హెడ్‌మాస్టరు. మీ కో పెయింటింగ్ యివ్వ మన్నారు"

"ఉహు !"

"వీటిలో ఏది కావాలో తీసుకోండి !"

ఓ అరడజను పెయింటింగ్స్ నా ముందు పడేసి అంది

అన్నింట్లో ఏది బాగుందో నాకు తెలియదు. అన్నీ బాగున్నట్లే ఉన్నాయి. దిక్కు తెలీక మంజుల ముఖంలోకి చూసాను.

టేబులుమీద మోచేతు లాన్చి—మోచేతుల్లో గడ్డం పెట్టుకుని నా ముఖంలోకి చూస్తున్న మంజుల పకాల్న నవ్వింది

నవ్వడం కూడా తెలుసునన్నమాట !

"ఎందుకూ ?" చిరాగ్గా అన్నాను

"మీ తెలివితక్కువకు ! అసలు మీదేవూరు ?"

'వల్లకాడు" మండిపోయింది నిజం చెప్పొద్దూ!

"అసాధ్యులే !"

" నా అసాధ్యం ఏం కన్పించింది ?"

"కాకపోతే, వల్లకాట్లోంచి ఎలా వచ్చారు ?"

పెయింటింగ్స్ చూస్తున్నాను

"అంత కష్ట మెందుకూ ! అన్నీ తీసుకు వెళ్ళండి !"

"అక్కర్లేదు"

"అస లక్కర్లేదా ? మరేం ఫర్వాలేదు ఇలా యిచ్చి అలా వెళ్ళండి" నా చేతుల్లోని పెయింటింగ్స్ చివాల్న లాక్కొని డ్రాయర్లో పెట్టుకుంది.

నాకు ఏడు పొచ్చినంత పనయింది కోపం, ఉక్రోషం పొంగాయి

ఏమిటీ మనిషి ! క్షణానికో రంగు—ఊసర వెల్లిలా ! మంజుల ఎగతాళి చేస్తున్నా పట్టించు కోక చరచరా వెళ్ళిపోయాను

ఆరోజంతా మంజులగురించే ఆలోచించాను ఓ రోజున సైన్సు పీరియడ్ అయిపోయినా లాబ్ నుండి పిల్లలు రాలేదు క్లాసులో కూర్చొని పిల్లలకోసం ఎదురు చూశాను ఇంటర్‌వల్ అయింది తీసికెళ్ళిన ఇండియాదేశపు పటం నన్ను చూసి జాలిగా నవ్వింది

"ఎక్స్‌పరిమెంట్ చేస్తున్నందువల్ల లేటయింది సార్ సైన్సు టీచరు ఏమనుకోవద్దని చెప్ప మన్నారు" అన్నాడు లీడరు

"ఘనకార్యం చేశారు !"

క్లాసు లీడరు కళ్ళు పెద్దవి చేసి చూశాడు. కళ్ళు ఎర్రజేసి హెడ్‌మాష్టరు రూంవైపు నడి చాను రూం తాళం పెట్టింది ధర్మయ్యను కేక పెట్టి హెడ్‌మాష్టరు ఎక్కడ కెళ్ళారని అడిగాను.

"చిన్న పాపకు బాగులేదంటే వెళ్ళారు"

స్కూలు వదిలాక హెడ్‌మాష్టరుగారింట్లో సుడిగాలిలా వాలాను

హెడ్‌మాష్టరు భుజం తట్టి కూర్చోబెట్టారు

"అర్జంటు పనేమన్నా ఉందా ?" చిరు నవ్వుతో అడిగారు

తల ఊపాను హెడ్‌మాష్టరు ఎదురుగా కుర్చీలో కూర్చొని ఏమిటో చెప్పమన్నట్లు చూసారు

"ఈరోజు మంజుల నా పీరిడు తీసుకుంది"

హెడ్మాష్టరు బాధగా నవ్వారు

"మంజులంటే మీ కెందు కంత కోపం ?" నా కళ్ళలోకి చూస్తూ అడిగారు

నా కే జవాబు తోచలేదు

"నే నారోజు ఒక పీరిడు తీసుకున్నందుకు కంప్లయింట్ చేసింది ఈరోజు నా పీరిడు ఎలా తీసుకుంటుంది ?" జవాబు చెప్పటం చేతకాక ఎదురు ప్రశ్న వేశాను

"నిజమే ! అయితే మంజుల నన్నడిగే అలా చేసింది మీ పర్మిషన్ తీసుకోలేదనే కదూ ! మీ కోసం చూసిందట— మీరు కనుపించక పోవ టంతో నన్నడిగింది"

అబద్ధం ! శుద్ధ అబద్ధం ! నాతో మాట్లా డేందుకు ముఖం చెల్లలేదు

"నే నెక్కడికీ వెళ్ళలేదు స్టాఫ్ రూంలోనే ఉన్నాను" పెద్దగా అరిచాను

"చూడు ప్రకాశం ! మంజుల నీ కేమి హాని చేసిందని, ఆమెమీద అంత కోపం ? సున్నితమైన ఆమె హృదయం ఇప్పటికే మోడుబారింది ఇంకా క్రూరంగా ప్రవర్తించి ఆమె హృదయాన్ని బండగా మార్చేందుకు దయచేసి ప్రయత్నం చేయకు

## 'కారా'

ఒకరోజున నేను నాస్నేహితుడు హోటల్‌కు వెళ్లాము. అర్డరు ఇచ్చేవాళ్ళే డబ్బులు ఇవ్వాలి. మావాడు ఆర్డరు ఇస్తాడని నేను, నేను ఇస్తానని వాడు చూస్తున్నాము. ఇలా కొంచెంసేపు గడిచింది. మా వాడిని కబుర్లలోకి దింపాను. "ఒరేయి, నేను కనుక ఈ ఏడాది పరీక్షలో పాసయితే మానాన్న కారు కొనిస్తా నన్నాడురా" అన్నాను నేను మెల్లగా. మావాడు ఆశ్చర్యంతో "కారా" అని అడిగాడు.

వెంటనే సర్వరు మా ఇద్దరికి చెరో ప్లేటు 'కారా' తెచ్చి ఇచ్చాడు.

డి. శంకర్, ఇ. సుదర్శన్
(మంచిర్యాల)

హెడ్‌మాస్టరు కళ్లలో నీళ్ళు నిలిచాయి

నేను నిరుత్తరుడనై కూర్చున్నాను

"ఇంకొన్నాళ్ళు ఇలాగే ఉంటే మంజుల తప్ప కుండా పిచ్చిదై పోతుంది నాకు తెలుసు" తనలో తనే గొణుక్కున్నాడు

"ఏమిటి మీ రనేది ?" నా తల గిర్రున తిరిగింది

"మంజుల విషయం మీకేం తెలియదా ? టీచర్సు ఎవ్వరూ మీతో ఏం చెప్పలేదా ?"

"చెప్పారు లేనిపోని గొప్పలు చెప్పుకుంటుందని కార్లూ—నౌకర్లూ,— మిద్దెలూ—ఓహ్ ఎంచేతో మరి నన్ను వదిలేసింది" సన్నగా నవ్వి అన్నాను

"దానిక్కారణం నేనే — 'నీ విషయ మంతా ఆయనకు తెలుసు' అని చెప్పాను ఏంటో ఈ జీవితం నిజంగా విచిత్రమైంది ప్రకాశం !"

నేను ఔనన్నట్లు తలూపాను హృద యంలో చెయ్యిపెట్టి దేవినట్టయింది నే ననుకున్నట్లు మంజులకు అహం, గర్వం, రీవి — అవేం లేవా ? ఇవన్నీ పిచ్చి పనులా ? మంజుల నెవరూ పిచ్చిదనుకోరే ?"

"చూడ్డానికి మంజుల పిచ్చిదానిలా కనుపించదు" మెల్లగా గొణిగాను

"పిచ్చిదంటే వీధుల్లో పరిగెత్తి గోలచేస్తూ రాళ్ళు విసరడం కాదు ప్రకాశం !—నలుగురిలో ఎలా మెలగాలో — ఎలా మాట్లాడాలో తెలీని పిచ్చిది అమాయకురాలని చెప్పలేను గానీ — ఒక విధంగా ఆమె హృదయంలోని మార్దవం — మాధుర్యం మన కారిన్యానికి యింకిపోయాయి"

"మన మేం చేస్తాం ?"

"నిజంగా నీకు తెలీదా ?"

"తెలిస్తే ఎందు కడుగుతాను ?"

"మంజుల నాన్న—నేను ప్రాణ స్నేహితులం. మా యింటి ప్రక్కనే మంజులవాళ్లుండేవారు మంజుల ఫోర్తుఫారం చదివే రోజుల్లో వాళ్లమ్మ ఎవరితోనో లేచి వెళ్లిపోయింది పూర్తిగా తెలియని వయసూ కాదు ఆ తప్పు తను చేసినట్లే బాధపడేది ఇరుగూ, పొరుగూ మంజుల్ని చూపుల్తోనే హింసించారు వాళ్ళ నాన్న తట్టుకున్నాడు కాని, మంజుల తట్టుకోలేక పోయింది ఇతర్ల ముఖం చూసేందుకు భయపడేది నే నప్పుడు వాళ్ళకు ఇంగ్లీషు టీచర్ని అతి కష్టం మీద మంజులను స్కూలుకు తీసుకు రాగలిగాను— చూడు ప్రకాశం ! తల్లిదండ్రులు చేసిన అవివేకపు పనులకు బిడ్డ లెంత బాధపడతారో" గద్గద కంఠంతో అన్నారు హెడ్‌మాస్టరు

"అవును"

"ఆ రోజునుండి మంజుల మారిపోయింది ఎవర్తో మాట్లాడేది కాదు స్నేహితులు లేరు క్లాసులో పాఠాలు వినేదో లేదో నా కనుమానమే— ఎప్పుడు చూసినా ముఖంలో బాధ—ఓరోజు దగ్గరకు పిలిచి "ఎందుకు తల్లీ అలాగుంటా" వని అడిగాను

"నన్నందరూ ఎగతాళి చేస్తారు అసహ్యించుకుంటారు. నేనేం చేశాను మాస్టారూ ?" కన్నీళ్లతో అంది మంజుల

"ఏం జవాబు చెప్పేది ?"

"ఊ . . . ."

"నిన్నెవరూ అలా చూడ్డంలేదు తల్లీ ! భ్రమ పడుతున్నావు నీనీడను చూసి నీవే భయపడుతున్నావు ఎప్పటిలాగ అందరితో ఆడుకో — మాట్లాడు" అన్నాను "ఉహూ నా చేతకాదు" అని దోసిట్లో ముఖం పెట్టుకుని ఏడ్చింది ఎప్పుడూ యిలా ఉంటే పిచ్చి పడతుందని— డ్రాయింగు నేర్చుకునేందుకు వో మాస్టర్ని కుదిర్చాము " ఎప్పుడూ ఏవో పిచ్చి గీతలు గీసుకుంటూ ఉండేది—

ఆ సంవత్సరం ఫోర్తుఫాం ఫెయిలయింది ఆ వేసవిలోనే టైఫాయిడ్ జ్వరమొచ్చి అందరం ఆశ వదులుకున్నాము నేనూ—వాళ్ల నాన్న మంచం కనిపెట్టుకొనే ఉన్నాం భగవంతుడి దయవల్ల మంజుల కళ్ళు తెరిచింది ఇక ఈ వూళ్లో ఉంచితే మంజుల పరిస్థితి మరీ అధ్వాన్నమై పోతుందని గుంటూరు కాన్వెంటులో చేర్చాము ఇది వాళ్ల నాన్న శక్తికి మించిన పని అయినా తప్పదు కనుక అల్లా చెయ్యాల్సొచ్చింది చదువుమీద ధ్యాస కలిగింది కానీ—మంజుల పూర్తిగా మారిపోయింది. "పిల్లల్తో వాళ్ళమ్మ చనిపోయిందన్నీ, వాళ్ల నాన్న లాయరనీ—రెండు మిద్దెలూ—కార్లూ— ఏమిటేమిటో గొప్పలు చెప్పుకునేది పోయిన తన గౌరవాన్ని యీలాగన్నా పొందాలనుకుందేమో పిచ్చితల్లి ! అసలు విషయం కనుక్కొని పిల్లలంతా తెగ ఏడ్పించేవాళ్ళు గుంటూరులో ఎస్ ఎస్ ఎల్ సి పాసయ్యింది గుంటూరులోనే ఉంచటం యిష్టంలేక మద్రాసులో కాలేజీకి పంపాము అప్పటికే ఉన్న ఒక్క యింటిమీద అప్పు పూర్తిగా పెరిగింది వాళ్ల నాన్న ఆరోగ్యం పూర్తిగా చెడింది నలుగురులో గొప్పగా ఉండాలని డబ్బంతా గుడ్డలకీ, టాయిలెట్ సామాన్లకే పోసేది మేము ఎంతగానో చెప్పాము కాని ప్రయోజనం లేకపోయింది మద్రాసులో ఉండగా పెయింటింగ్ నేర్చుకుంది మంజుల నిజ రూపాన్ని చూడాలంటే పెయింట్ చేసేటప్పుడే చూడాలి భగవంతుడా వరాన్నిచ్చి — అధఃపతనంనుండి మంజులను రక్షించాడు లేకుంటే మంజుల యీపాటికి వీధుల్లో తిరిగేది—దేవుడి దయవల్ల ఎక్కడా తప్పకుండా బి ఎస్ సి పాసయి వచ్చింది అయితే ఏం ప్రయోజనం ? మంజుల చదువు ముగించి రావటం, వాళ్ల నాన్న మంజులను నా చేతుల్లో పెట్టి కన్నుమూయడం జరిగింది వాళ్ల నాన్న చనిపోతే మంజుల ఒక్క కన్నీటిబొట్టు కూడా కార్చలేదు ఆశ్చర్యంగా లేదూ ?"

"ఉహూ" తల అడ్డంగా తిప్పాను

"మంజుల రక్తబంధాల్ని మరచిపోయింది ! తనెవరో తనకు తెలీనంతగా మారిపోయింది— ప్రకాశం ! ఇంతకన్నా అన్యాయం మంజుల కేం జరగాలి ?"

"నేను మరోలా అనుకున్నాను" గద్గద కంఠంతో అన్నాను.

"అవును తెలియనివాళ్లలాగే అనుకుంటారు'

"క్షమించండి" లేచి నిలబడ్డాను.

"కూర్చో ప్రకాశం ! పూర్తిగా విను ఈ పిచ్చి తల్లి నిలా వదిలేస్తే ఏమవుతుందోనని యిక్కడే


శ్రీ బాలాంజనేయ ప్రశ్న

మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. 2 రూ॥ M O. పేరుండి నెలలువారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ ప్రూ రి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును హనుమాన్ జ్యోతిషాలయము, 10వ లైను, అరండల్ పేట, గుంటూరు-2.

Tel SOUND Phone No 120.

స్త్రీలపాలిటి కామధేనువు

"డిస్మికూ్యర్"

(రిజిస్టర్డు)

(ఋతుశూలహారి)

వేలకొలది స్త్రీలు "డిస్మికూ్యర్" వాడి గంటునొప్పి బాధనుండి నివారింపబడిరి గంటునొప్పి బాధను గ్యారంటీగా పోగొట్టును వెల రు 4-0-0

డాక్టర్ సి. మల్లిక్స్ ఫార్మసి

విశాఖపట్నం

డిస్ట్రిబ్యూటర్సు

వైజాగ్ రేడియో కో, విశాఖపట్నం-1




సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యమగు సంతానమును కలుగజేయును. అన్నిచోట్ల దొరకును సీసా 2-8-0

కృష్ణా బ్రదర్స్ బెజవాడ

ఉద్యోగం వేయించాను తన కిష్టమైందా చాలా చక్కగా టీచ్ చేస్తుంది—నువ్వెప్పుడు వినలేదా ?" హెడ్‌మాస్టరు నా కళ్లల్లోకి పరిశీలనగా చూస్తూ అడిగారు

లేదన్నట్లు తలూపి వచ్చేశాను తర్వాత వారం రోజులు మంజుల స్కూలుకు రాలేదు. హెడ్ మాస్టరు కూడా అంతగా కనుపించలేదు ఓరోజు ఆఫీసులో ఉంటే ధైర్యంచేసి అడిగాను

"జ్వరం గవర్నమెంట్ హాస్పిటల్లో చేర్పించాను వారంగా మనిషి మన స్వాధీనంలో లేదు ఈరోజే కాస్త తెలివి వచ్చింది"

"అంత జ్వరమా ?"

"అవును వారం రోజుల క్రిందట వాళ్లమ్మ తిరిగొచ్చింది"

"ఆ"

"ఎలా వచ్చిందని అడుగు— ప్రాణాలు కళ్లలో పెట్టుకు వచ్చింది టి బి అట ! చూడాలనే ఆశ తోనే వచ్చింది ఎక్కడో సత్రంలో దిగి మంజులను పిలవనంపింది మంజుల పోనంటే పోనని మొండికేసింది నేనే రహస్యంగా తీసుకెళ్లాను "

నా కళ్లలో దేనికోసమో వెతుకుతున్నట్లని పించింది—కళ్లు దించుకున్నాను

"ఆ రాత్రే ఆమె కళ్లు మూసింది తెల్లవారే సరికి మంజులకు జ్వరం మండిపోతుంది ఈరోజే కాస్త తెలివొచ్చినట్లుంది"

ఆ సాయంత్రం హాస్పిటల్‌కు పరుగెత్తాను నర్సు జ్వరం చూస్తోంది మంజుల నన్ను గుర్తు పట్టిందో లేదో గాని అటువంటి భావాలు మటుకు ముఖంలో చూపలేదు టెంపరేచర్ నోట్‌చేసి నర్సు వెళ్లిపోయింది బత్తాయిపళ్లు లాకర్ మీద పెట్టి కాసేపు నిల్చున్నాను మంజుల ఏం మాట్లాడ లేదు కిటికీలోంచి శూన్యాకాశంలోకి చూస్తున్నట్లుంది

"ఎలా ఉంది" ప్రక్కనే స్టూలుమీద కూర్చుంటూ అడిగాను

మంజుల ఉలిక్కిపడి నావైపు చూసింది

"జ్వరం తగ్గిందా ?"

"ఊఁ !"

"హెడ్‌మాస్టరు బత్తాయిపళ్లు పంపారు" (అబద్ధం నేనే తీసుకెళ్లాను)

"ఓ పండు వలవనా ?"

అంగీకారంగా తలూపింది.

తొనలు వలిచి ప్లేటులో పెట్టి మంచంమీద పెట్టాను.

"తీసుకో."

"వద్దు."

"వలవమన్నావుగా !"

"ఎప్పుడూ ! ?" పిచ్చిగా నా కళ్లల్లోకి చూసింది.

హెడ్‌మాస్టరూ — ఆయన భార్య వచ్చారు. ఎన్నో విధాల నచ్చచెప్పి పండు తినిపించారు. హెడ్ మాస్టరు భార్య అక్కడే ఉండిపోయింది నేనూ హెడ్‌మాస్టరూ వచ్చేశాము

మర్నాడు సాయంకాలం వెళ్లాను

మంజుల చిరునవ్వుతో ఆహ్వానించింది నేను ఆశ్చర్యపడ్డాను

# రాగోదయం

బొత్తాయి పండు ఒలిచి యివ్వమంది ఒలిచి ఇచ్చాను.

"మా అమ్మ చనిపోయింది"

"తెలుసు" మంజుల కళ్లలోకి చూస్తూ అన్నాను

క్షణం క్రితం నవ్వుతున్న ముఖం విషాదా చ్ఛాదితమైంది

"మా అమ్మ మా అమ్మ " మంజుల చెప్పలేకపోయింది కళ్లల్లో నీళ్లు తిరిగాయి

"నా కన్నీ తెలుసు మంజులా ! నువ్వేం బాధ పడకు" అనునయంగా లన్నాను

"మీరు వెళ్లండి ! యిక్కడ్నుంచి వెళ్లిపోండి"

ఆ కర్కశత్వం ఎక్కణ్నుంచి వచ్చిందో నా కర్థం కాలేదు

నిరాశతో యింటి ముఖం పట్టాను తరువాత వారం రోజులకు మంజుల స్కూలుకు వచ్చింది చిరునవ్వుతో పలకరించాను ఇంకా ఆ విషాద మేఘాలు ముఖంలోనుండి తొలగిపోలేదు

నా హృదయం ద్రవించింది

"ఇప్పుడు కులాసాయే కదూ !"

"ఊఁ ఆరోజు హాస్పిటల్లో వెళ్లిపొమ్మన్నా ననే కోపం వచ్చిందికదూ !"

"లేదు" సంతోషంతో లన్నాను

"లేకుంటే తర్వా తొక్కసారి గూడా రాలేదేం?"

"నీ క్కోపం తెప్పించటం యిష్టంలేక"

మంజుల నవ్వింది నవ్వులో యీరోజు జీవం తొణికిస లాడింది

"ఆరోజు పెయింటింగ్ కావాలన్నారు" డ్రాయర్లో పెయింటింగ్స్ తీస్తూ అంది

పెయింటింగ్సన్నీ గాలించి చివరి కొకటి తీసి నా ముందు పెట్టింది ఆత్రంగా దాని వైపు చూశాను

పచ్చని కొమ్మమీద—తెల్లని పావురాల జంట నీలాకాశంలో విహరిస్తున్న నీలి మబ్బుల్ని అను రాగంతో ముద్దు పెట్టుకుంటున్న నీలి కొండలు. ఆ కొండలనుండి మందగమనంతో ప్రవ హించే సెలయేరూ. అత్యంత రమణీయంగా ఉంది. పట్టు తప్పి పరుగెత్తి పోతున్న హృద యాన్ని పట్టి ఆపాను.

"ఇది మీకోసం మొన్ననే వేసాను."

"థేంక్స్" మంజుల కళ్లలోకి చూసి నవ్వి అన్నాను. విశాలమైన మంజుల కళ్లు సిగ్గుతో క్రిందకు వాలాయి. మరుక్షణమే నా కళ్లలోకి చూసింది

"ఆమె నల్లని కళ్లలో పారాడుతున్న రాగ రేఖలు నా జీవితానికి అనురాగరేఖలై—జీవిత గమ్యానికి నన్ను చేర్చేటట్లు చూడు భగవాన్" మనసులోనే ప్రార్థిస్తూ క్లాసువైపు నడిచాను ★


## నరముల దుర్బలత్వం వస్తే అంతా కోల్పోయినట్లే


* దూరదృష్టము
* మనస్సంకటము
* ఎక్కువ పని
* ఎడతెగని అజీర్ణము

నరముల బలహీనతలకు సామాన్య కారణాలు

* మతిమరుపు
* భీకరదృశ్యాలు
* భ్రాంతి
* ఆత్మహత్యాప్రయత్నములు
* చిత్త విభ్రమము

దీని భయంకర పరిణామములు

నరముల దుర్బలత్వము పోగొట్టుటకు



నేరుగా గాని ఉత్తరాల ద్వారా గాని కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతి, వారిని సంప్రదించండి.

Navratna Kalpa Pharmacy
Jullundur City (India)